నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం డిసెంబర్ 26 2025



suryachitramagazine@gmail.com



# 2025 ఫైనల్ రేస్ స్టార్ట్







నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 26 2025


# 2025 ఫైనల్ రేస్ స్టార్ట్



**ప్రతీ ఏటా లాగే 2025 కూడా ముగింపు దశకు వచ్చేసింది. అయితే ఈ ఏడాది చివర్లో సినిమా ప్రియులకు అసలైన విందు భోజనం దొరకబోతోంది. సాధారణంగా శుక్రవారం వచ్చే సినిమాల సందడి, ఈసారి క్రిస్మస్ పండుగ పుణ్యమా అని ఒక రోజు ముందే అంటే గురువారం నుంచే మొదలైపోతుంది. తెలుగు బాక్సాఫీస్ వద్ద ఈ వీకెండ్ ఏకంగా ఎనిమిది సినిమాలు పోటీ పడుతుండటం విశేషం. వీటిలో ముఖ్యంగా నాలుగు సినిమాలపై ఆడియెన్స్‌లో విపరీతమైన క్రేజ్ కనిపిస్తోంది. యువ హీరో రోషన్ మేక నటించిన 'ఛాంపియన్', ఆది సాయికుమార్ సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'శంబాల', హెబా పటేల్ హారర్ చిత్రం 'ఈషా'తో పాటు శివాజీ ప్రధాన పాత్రలో వస్తున్న 'దండోరా' సినిమాలు తమ ప్రమోషన్స్ మరియు ఆసక్తికరమైన కంటెంట్‌తో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించేలా ఉన్నాయి. అయితే..**

ఇంతటి పోటీలో మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన పాన్ ఇండియా మూవీ 'వృషభ', కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ యాక్షన్ సినిమా 'మార్క్' ప్రమోషన్ల లోటు వల్ల రేసులో వెనుకబడి కనిపిస్తున్నాయి.ఆశించిన స్థాయిలో బజ్ క్రియేట్ చేయలేకపోతున్నాయి. వీటితో పాటు 'పతంగ్', 'బ్యాడ్ గర్ల్స్' వంటి చిన్న సినిమాలు వస్తున్నాయనే విషయం కూడా చాలా మందికి తెలియదు. విడుదల తేదీల్లో జరిగిన కొన్ని మార్పుల వల్ల ఇన్ని సినిమాలు ఒకేసారి మీద పడటంతో థియేటర్ల వద్ద రద్దీ పెరగనుంది. మొత్తం మీద ఈ ఏడాది ముగింపులో బాక్సాఫీస్ దగ్గర గట్టి పోటీ నెలకొంది, మరి వీటిలో ఏది బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందో చూడాలి. అక్షయ్ ఖన్నా, రణవీర్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'ధురంధర్' సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. బాలీవుడ్ సూపర్ స్టార్ చిత్రాలను వెనక్కి నెట్టి.. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సినిమా హిందీలో మాత్రమే విడుదలైనప్పటికీ.. వరుసగా 3 వారాల పాటు రూ.20 కోట్లకు పైగా (సుమారు %వి%200 మిలియన్లు) వసూలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. దక్షిణ భారతదేశంలో కూడా ధురంధర్ సినిమాకు మంచి ఆదరణ దక్కింది. మౌత్ టాక్, సోషల్ మీడియా ట్రెండ్స్ ఈ సినిమాను పాన్-ఇండియా మూవీగా మార్చాయి. ఈ భారీ విజయంతో మేకర్స్ పెద్ద ప్లాన్ వేశారు.



డిసెంబర్ 5న హిందీలో విడుదలైన ధురంధర్ చిత్రం 2025లోనే బిగ్గెస్ట్ ఇండియన్ హిట్‌గా నిలిచింది. ధురంధర్ విజయంతో మేకర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ధురంధర్-2'ను 2026న ఈద్ సందర్భంగా మార్చి 19 విడుదల చేస్తున్నట్లు మేకర్స్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. దక్షిణాదిలోని పంపిణీదారులు, ప్రేక్షకుల డిమాండ్‌ను గుర్తించిన నిర్మాతలు ధురంధర్-2 ను మొదటి రోజే నాలుగు ప్రధాన ప్రాంతీయ భాషలలో రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో ధురంధర్ సీక్వెల్ విడుదల కానుంది.

2026 ఈద్ సందర్భంగా విడుదల కానున్న ధురంధర్-2.. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా రణ్‌వీర్ సింగ్ స్టార్ పవర్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత ఆదిత్య ధర్ దర్శకత్వం వహించగా.. జియో స్టూడియోస్, బి62 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. ఈ చిత్రంలో రణ్‌వీర్ గూఢచారి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు. యాక్షన్ సీక్వెన్స్‌లలో ఆయన నటనకు ప్రశంసలు దక్కుతున్నాయి. అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, ఆర్ మాధవన్ లాంటి స్టార్స్ పెర్ఫార్మెన్స్ కూడా సినిమాకు బాగా ప్లస్ అయింది. ధురంధర్ 20 రోజుల్లో బాక్సాఫీస్ వద్ద రూ.935 కోట్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఐదు భాషల్లో రిలీజ్ కానున్న ధురంధర్-2 ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుసగా కొత్త సినిమాలు విడుదలవుతూ బాక్సాఫీస్ దగ్గర సందడి చేస్తున్నాయి. భారీ బడ్జెట్ చిత్రాలు, పాన్ ఇండియా మూవీస్ పోటీ పడుతున్న ఈ తరుణంలోనూ, తెలుగు ప్రేక్షకులు తమ మనసుకు నచ్చిన పాత క్లాసిక్ సినిమాలను బిగ్ స్క్రీన్‌పై చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అందుకే మేకర్స్ కూడా పాత సూపర్ హిట్ చిత్రాలను రీ-రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అందరి ఫేవరెట్ మూవీ 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రం మళ్లీ వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. విక్టరీ వెంకటేష్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించిన ఈ అద్భుతమైన చిత్రాన్ని న్యూ ఇయర్ కానుకగా జనవరి 1న విడుదల చేయబోతున్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అందించిన చురుకైన సంభాషణలు, దర్శకుడు కె. విజయభాస్కర్ మేకింగ్ ఈ సినిమాను ఒక ఎవర్‌గ్రీన్ హిట్‌గా నిలబెట్టాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 26 2025 3



**కొన్ని కొన్ని పాత్రల్లో కొందరు నటీనటులు ఇమిడిపోతారు. రాముడు, కృష్ణుడిగా ఎన్టీఆర్ ఎలా జనహృదయాలలో సుస్థిరస్థానం పొందారో అదేరీతిలో నవరసనటనా సార్వభౌమ కైకాల సత్యనారాయణ యముడు పాత్రకు అచ్చుగుద్దినట్టు సరిపోతారు. వీరు ఆరు దశాబ్దాలుగా తెలుగు సినిమాకు సేవలందించారు. దాదాపు 770కు పైగా సినిమాల్లో నటించి మెప్పించారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రకరకాల పాత్రల్లో ప్రేక్షకుల్ని మెప్పించిన లెజెండ్రీ నటుడు కైకాల సత్యనారాయణ.**

**బాల్యం - విద్యాభ్యాసం**

కైకాల సత్యనారాయణ 1935 జులై 25న కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో జన్మించారు. స్కూల్ చదువును గుడ్లవల్లేరు గ్రామంలో పూర్తి చేసుకున్నారు. విజయవాడలో ఇంటర్మీడియట్, గుడివాడ కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్‌ను పూర్తి చేసుకున్నారు. వీరి వంశంలో మొట్టమొదటిసారి డిగ్రీ సంపాదించిన తొలి వ్యక్తి సత్యనారాయణ.

**వివాహం**

సత్యనారాయణ వివాహం1960 ఏప్రిల్ 10న నాగేశ్వరమ్మతో జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్ళు, ఇద్దరు కుమారులు ఉన్నారు. సత్యనారాయణ నాటకాలు వేసే సమయంలోనే సినిమాలలో పనిచేస్తారా? అని ఒక డైరెక్టర్ అడగగా 'నేను ముందు డిగ్రీ పూర్తి చేసుకోవాలి. డిగ్రీ చదివిన తరవాతే సినిమాల గురించి ఆలోచిస్తాను' అని ఆయన చెప్పారు. చదువు పూర్తి చేసుకున్న తరువాత సత్యనారాయణ మద్రాస్ వెళ్ళి అక్కడే కొంతకాలం ఉండి అవకాశాల కోసం ఎదురు చూశారు. మద్రాస్ లో ఉన్న రోజుల్లో చాలా అవకాశాలు వచ్చినా ఏ సినిమాకి కూడా సెలెక్ట్ కాలేదు. అవకాశాలు వెతుకుతున్న ఈ సమయంలో వసతి సౌకర్యం లేక 15 రోజులపాటు ఒక పార్క్‌లో పడుకున్నారు. ఇంత కఠిన సమయంలో కూడా మద్రాస్ వదిలి వెళ్ళిపోకూడదు అని ఆయన నిశ్చయించుకొని అక్కడే ఉండి ప్రయత్నాలు చేసేవారు. 1959లో 'సిపాయి కూతురు' చిత్రంతో సత్యన్నారాయణ తెలుగు చిత్రసీమలోకి అడుగు పెట్టారు. 60 ఏళ్ళ నటప్రస్థానంలో 770 సినిమాలకు పైనే నటించారు. తన గంభీరమైన శరీరం, కంచు కంఠంతో సినిమాలలో వేషాల కోసం సత్యనారాయణ మద్రాసు వెళ్ళారు. ఒక పాత్ర అని కాకుండా వివిధ రకాల పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయనను మొదట గుర్తించింది డి.యల్.నారాయణ. 1959లో నారాయణ 'సిపాయి కూతురు' అనే సినిమాలో సత్యనారాయణకు ఒక పాత్ర ఇచ్చారు. దానికి దర్శకుడు చంగయ్య. ఆ సినిమా బాక్సు ఆఫీసు దగ్గర బోల్తాపడినప్పటికీ సత్యనారాయణ ప్రతిభను గుర్తించారు.

సత్యనారాయణను ఒక ప్రతినాయకుడుగా చిత్రించవచ్చు అని తొలుత కనిపెట్టింది జానపద బ్రహ్మ బి.విఠలాచార్య. ఇది సత్యనారాయణ సినిమా జీవితాన్నే మార్చేసింది. విఠలాచార్య సత్యనారాయణ చేత ప్రతినాయకుడుగా 'కనకదుర్గ పూజా మహిమ' చిత్రంలో అవకాశం ఇచ్చారు. ఆ పాత్రలో సత్యనారాయణ సరిగ్గా ఇమడటంతో, తర్వాతి సినిమాల్లో అతను ప్రతినాయకుడుగా స్థిరపడిపోయారు. ప్రతినాయకుడిగా తన యాత్ర కొనసాగిస్తూనే, సత్యనారాయణ సహాయ పాత్రలు కూడా వేసారు. ఇది ఆయనను సంపూర్ణ నటుడిని చేసింది. తెలుగు చిత్ర పరిశ్రమకు సత్యనారాయణ రూపంలో విలక్షణ నటుడు దొరికినట్లయింది. ఆయన యమగోల, యమలీల చిత్రాల్లో యముడిగా వేసి అలరించారు. ముఖ్యంగా యుముడి పాత్రతో ఆయన ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయారు. యమలీల చిత్రంలో యముడి పాత్రలో అద్భుతంగా నటించి నిజంగా యముడు ఇలానే ఉంటాడేమో? అన్నట్లుగా ప్రజల మనసులో నిలిచిపోయారు. కృష్ణుడు, రాముడుగా ఎన్టీఆర్ ఎలానో, యముడిగా సత్యనారాయణ అలా అని అందరి మెప్పుపొందారు. ఎస్.వి.రంగారావు ధరించిన పాత్రలను చాలావరకు సత్యనారాయణ పోషించారు. పౌరాణికాల్లో రావణుడు, దుర్యోధనుడు, యముడు, ఘటోత్కచుడు ఇత్యాది పాత్రలకు జీవం పోశారు. సాంఘికాల్లో రౌడీ, హీరోహీరోయిన్‌ల తండ్రి, తాత, కమెడియన్ ఇత్యాది అనేక పాత్రల్లో నటించి మెప్పించారు. కొన్ని పాత్రలలో సత్యనారాయణకు సాటి ఎవ్వరు లేరు అని చెప్పవచ్చు. కైకాలకు సంబంధించి మరో ఆసక్తికర విషయం ఏంటంటే సీనియర్ నటులు ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజులతో పాటుగా చిరంజీవి, నాగార్జున, వెంకటేష్, మహేష్ బాబు వంటి ఈ తరం హీరోలతో కూడా ఆయన నటించి సినీ దిగ్గజంగా ప్రశంసలందుకున్నారు. ఎస్వీ రంగారావు తరువాత అంతటి పేరు తెచ్చుకుని ఆ మహానటుడికి వారసుడనే ప్రశంసలందుకున్న నటుడు సత్యనారాయణ అంటే అతిశయోక్తి కాదు. ఆయన 1983లో రమా ఫిల్మ్ ప్రొడక్షన్ అనే సంస్థను ఏర్పాటుచేసి 'ఇద్దరు దొంగలు' అనే చిత్రాన్ని తన తమ్ముడు కె. నాగేశ్వరరావుతో కలిసి నిర్మించారు. కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కృష్ణ, శోభన్‌బాబు ప్రధాన పాత్రల్లో నటించారు. 1984 జనవరి 14న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఆ తరువాత 1990లో చిరంజీవితో 'కొదమ సింహం' చిత్రాన్ని, అక్కినేని నాగేశ్వరరావుతో 'బంగారు కుటుంబం' చిత్రాన్ని, బాలకృష్ణతో 'ముద్దుల మొగుడు' ఇత్యాది అనేక చిత్రాలను నిర్మించి మంచి విజయాలను సాధించి చిత్రపరిశ్రమపై తనదైన ముద్రను వేశారు. సత్యనారాయణ సినిమా జీవితం తరువాత రాజకీయల లోకి కూడా రావటం జరిగింది. రాజకీయాల్లో కూడా ఆయన రాణించారు. 1996వ సంవత్సరంలో రాజకీయాల్లోకి అడుగుపెట్టి తెలుగు దేశం పార్టీ తరపున మచిలీపట్టణం నియోజక వర్గం నుంచి పోటీచేసి 11వ లోక్‌సభకు ఎంపికయ్యారు. ఆరు దశాబ్దాలు పైబడి తన అద్భుతమైన నటనతో సినీ ప్రేక్షకులను అలరించిన సత్యనారాయణ వయోభారం, అనారోగ్య కారణాల వల్ల కొంత కాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. ఆయన ఇద్దరు కుమారులను సత్యనారాయణ పరిశ్రమకు దూరంగా ఉంచారు. అయితే 2018లో వచ్చిన 'కేజీఎఫ్' సినిమాకు వీరి కుమారుడు సమర్పకుడిగా వ్యవహరించారు.

**యముడు పాత్రకు బ్రాండ్ అంబాసిడర్**

'ధర్మ పరిరక్షణ ధురంధరుండా... యముండా' అంటూ సత్యనారాయణ చెప్పిన ట్రేడ్ మార్క్ డైలాగ్ ఇప్పటి ఎవర్ గ్రీన్. యముడు పాత్ర అంటే చాలు కైకాల సత్యనారాయణ బ్రాండ్ అంబాసిడర్ అన్నరీతిలో ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. తెర మీద నిండుగా గంభీరంగా కనిపించే ఆయన ఆహార్యం,కంచులా మోగే స్వరం, భయానక బీభత్స రసాలను పలికించే నటన ఇలా యముడి పాత్రకు కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనకు పుట్టుకతోనే వచ్చాయి. అందుకే 1977లో విడుదలైన 'యమగోల' సినిమాలో యముడి పాత్రకు ఆయనే కావాలని ఎన్టీఆర్ కోరి ఎంచుకున్నారు. ఎన్టీఆర్ మాస్ యాక్టింగ్ తోడు సత్యనారాయణ హుందాతనం కలిసి యమగోల సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. నరుడు, యముడి మధ్య జరిగే పోటా పోటీ సన్నివేశాలతో యమగోల వెండితెర మీద సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్ని కాదు. ఆ సినిమా ఘన విజయం సాధించటానికి యముడి పాత్ర కూడా ఓ ముఖ్య కారణం. యమగోల సక్సెస్ తరువాత యముడి పాత్ర అంటే సత్యనారాయణ మాత్రమే గుర్తొచ్చేలా ప్రేక్షకుల హృదయాల్లో పేటెంట్ హక్కులు పొందారాయన. తనదైన నటనను ప్రదర్శించే పాత్రలు వచ్చిన ప్రతీసారి వెండితెరపై చెలరేగిపోయారు. యమగోల సక్సెస్ తరువాత యముడి పాత్ర హిట్ ఫార్ములాగా మారింది. ఆ మీదట 1988లో విడుదలైన 'యముడికి మొగుడు' చిత్రంలో మెగాస్టార్ చిరంజీవితో పోటాపోటీగా యముడు పాత్రలో నటించారు. ఆ తరువాత సత్యనారాయణ 1994లో విడుదలైన 'యమలీల' చిత్రంలో ఆయన యముడు పాత్రను అద్భుతంగా పోషించారు. ఇందులో హాస్యరసం ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం 2007లో విడుదలైన 'యమగోల మళ్ళీ మొదలైంది' చిత్రంలో ఆయన యముడుగా ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించారు. ఈ విధంగా యముడుగా సత్యనారాయణ చాలా ప్రసిద్ధి చెందారు. ఈ చిత్రాల తరువాత 'యమగోల మళ్లీ మొదలైంది', రవితేజ 'దరువు' చిత్రాల్లో యముడుగా నటించి యముడి పాత్రకు ట్రేడ్ మార్క్‌గా నిలిచిపోయారు.

**ఎన్టీఆర్‌కు డూప్‌గా సత్యనారాయణ**

ఎన్టీరామారావు అనేక చిత్రాలలో ద్విపాత్రాభియనం చేశారు. సత్యనారాయణ ప్రతిభను గుర్తించటానికి ఆయన రూపు రేఖలు కారణమని చెప్పవచ్చు. ఎన్టీర్‌ను పోలి ఉండటటం మరో కారణం. ఎన్టీఆర్ కు ఒక మంచి నకలు దొరికినట్లు అయింది. అప్పుడే ఎన్టీఆర్ కూడా ఇతన్ని గమనించారు. 1960లో ఎన్టీఆర్ తన సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణిలో సత్యనారాయణకు ఒక పాత్రనిచ్చి ప్రోత్సహించారు. ఈ సినిమాకి యస్.డి.లాల్ దర్శకత్వం వహించినవారు. ఈ సినిమాలో సత్యనారాయణ యువరాజు పాత్ర వేశారు. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన అనేక చిత్రాలలో సత్యనారాయణ డూప్‌గా నటించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అప్పట్లో గ్రాఫిక్స్ తక్కుగా ఉండేవి. ద్విపాత్రాభినయం చేసిన రెండు పాత్రలు ఎదురెదురుగా మాట్లాడుకోవలసి వచ్చిన సందర్భంలో సత్యనారాయణ ఎన్టీఆర్ డూప్‌గా నటించారు. ఒకే రకమైన పోలికలు కల వ్యక్తిలను చూస్తే ప్రతి ఒక్కరూ కాసేపు అలౌకిక ఆనందాన్ని పొందుతారు. ముఖ్యంగా ఈ తరహా పాత్రల్లో హీరోలు కనిపించే సినిమాలు మన ప్రేక్షకులకు ఎంతో ఇష్టం. మనిషిని పోలిన మనుషులు, కవలలైతే అందులో సినిమా కథలయితే ఆ వినోదానికి, ప్రమోదానికి హద్దులే ఉండవు. అలా ప్రేక్షకుల్ని సమ్మోహితుల్ని చేస్తే ఎన్టీఆర్ అనేక చిత్రాలలో ద్విపాత్రాభినయం చేశారు. తర్వాత దానవీరశూరకర్ణలో శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, కర్ణుడు మూడు పాత్రలు, శ్రీమద్విరాట్‌పర్వములో ఏకంగా ఐదు పాత్రల్లో నటించి మెప్పించారు. కులగౌరవం చిత్రంలో సైతం ఆయన తాత, తండ్రి, కుమారుడుగా మూడు పాత్రలను పోషించారు. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన అనేక చిత్రాలు ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. 1964లో తొలిసారి రాముడు- భీముడులో ద్విపాత్రాభినయం చేశారు. తర్వాత అదే ఏడాది అగ్గిపిడుగు, శ్రీ సత్యనారాయణ మహాత్మ్యం ఇత్యాది చిత్రాలలో ద్విపాత్రాభినయం చేసి రికార్డు నెలకొల్పారు. ఆ తరువాత మంగమ్మ శపథం, శ్రీకృష్ణపాండవీయం, గోపాలుడు-భూపాలుడు, నిర్దోషి, తిక్క శంకరయ్య, భలే తమ్ముడు, పిడుగు రాముడు, అగ్గి పిడుగు, గండికోట రహస్యం, తాతమ్మకల, రాముని మించిన రాముడు, శ్రీరామ పట్టాభిషేకం, సర్కస్ రాముడు, మా ఇద్దరి కథ, వాడేవీడు, విశ్వరూపం, మనుషులంతా ఒక్కటే, ప్రేమసింహాసనం, చండశాసనుడు, యుగంధర్, గజదొంగ, కొండవీటి సింహం, జస్టిస్ చౌదరి, బొబ్బిలిపులి, సర్దార్ పాపారాయుడు, సామ్రాట్ అశోక చిత్రాల్లో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేశారు. శ్రీకృష్ణ సత్య చిత్రంలో రాముడు, కృష్ణుడు, రావణాసుడిగా నటించి రక్తి కట్టించారు. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన అత్యధిక చిత్రాలలో కైకాల సత్యనారాయణ డూప్‌గా నటించేవారు. తొలిసారిగా రాముడు-భీముడు చిత్రంలో ఎన్టీఆర్‌కు ఆయన డూప్‌గా నటించడం పలు సన్నివేశాలలో స్పష్టంగా కనిపించింది.

**సత్యనారాయణ నటించిన ప్రముఖ చిత్రాలు**

పౌరాణిక- ఇతిహాస చిత్రాలు: లవకుశ, శ్రీకృష్ణార్జున యుద్ధం, దాన వీర శూర కర్ణ, శ్రీమద్విరాట పర్వం, శ్రీకృష్ణ పాండవీయం, సీతారామ కళ్యాణం, మాయాబజార్, పాతాళ భైరవి ఇత్యాది చిత్రాలలో నటించారు.

సామాజిక- కుటుంబ కథా చిత్రాలు: అపూర్వ సహోదరులు, మూగమనసులు, గుండమ్మ కథ, దేవదాసు, సత్యం శివం, బంధువు ఇత్యాది చిత్రాలలో నటించారు.

ఎన్.టి.ఆర్ తో చేసిన ప్రసిద్ధ చిత్రాలు : దాన వీర శూర కర్ణ, లవకుశ, శ్రీకృష్ణ పాండవీయం, భీష్మ, జగదేక వీరుని కథ ఇత్యాదివి.

కామెడీ-విలన్ పాత్రలతో పేరు తెచ్చిన చిత్రాలు: అప్పు చేసి పప్పు కూడు, రాముడు -భీముడు, బొబ్బిలి రాజా, గోరింటాకు ఇత్యాదివి.

ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, చిరంజీవి, బాలకృష్ణ వంటి మూడు తరాల హీరోలతో సత్యనారాయణ నటించారు. పౌరాణిక, విలన్, హాస్యం, క్యారెక్టర్ పాత్రలన్నింటిలో సమాన ప్రతిభతో నటించారు. తెలుగు సినిమా చరిత్రలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందారు.

**‘ధర్మ పరిరక్షణ ధురంధరుండా... యముండా’ అంటూ సత్యనారాయణ చెప్పిన ట్రేడ్ మార్క్ డైలాగ్ ఇప్పటి ఎవర్ గ్రీన్. యముడు పాత్ర అంటే చాలు కైకాల సత్యనారాయణ బ్రాండ్ అంబాసిడర్ అన్నరీతిలో ప్రేక్షకుల హృద యాలలో చెరగని ముద్ర వేశారు. తెర మీద నిండుగా గంభీరంగా కనిపించే ఆయన ఆహార్యం,కంచులా మోగే స్వరం, భయానక బీభత్స రసాలను పలికించే నటన ఇలా యముడి పాత్రకు కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనకు పుట్టుకతోనే వచ్చాయి. అందుకే 1977లో విడుదలైన ‘యమగోల’ సినిమాలో యముడి పాత్రకు ఆయనే కావాలని ఎన్టీఆర్ కోరి ఎంచుకున్నారు. ఎన్టీఆర్ మాస్ యాక్టింగ్ తోడు సత్యనారాయణ హుందాతనం కలిసి యమగోల సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. నరుడు, యముడి మధ్య జరిగే పోటా పోటీ సన్నివేశాలతో యమగోల వెండితెర మీద సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్ని కాదు. ఆ సినిమా ఘన విజయం సాధించటానికి యముడి పాత్ర కూడా ఓ ముఖ్య కారణం. యమగోల సక్సెస్ తరువాత యముడి పాత్ర అంటే సత్యనారాయణ మాత్రమే గుర్తొచ్చేలా ప్రేక్షకుల హృదయాల్లో పేటెంట్ హక్కులు పొందారాయన. తనదైన నటనను ప్రదర్శించే పాత్రలు వచ్చిన ప్రతీసారి వెండితెరపై చెలరేగిపోయారు. యమగోల సక్సెస్ తరువాత యముడి పాత్ర హిట్ ఫార్ములాగా మారింది. ఆ మీదట 1988లో విడుదలైన ‘యముడికి మొగుడు’ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవితో పోటాపోటీగా యముడు పాత్రలో నటించారు. ఆ తరువాత సత్యనారాయణ 1994లో విడు దలైన ‘యమలీల’ చిత్రంలో ఆయన యముడు పాత్రను అద్భుతంగా పోషించారు.**



**సత్యనారాయణ నటించిన ముఖ్యమైన చిత్రాలు**

సిపాయి కూతురు (1959) (మొదటి సినిమా), లవకుశ (1963), పాండవ వనవాసం (1965), పరమానందయ్య శిష్యుల కథ (1966), ప్రేమనగర్ (1971), తాతా మనవడు (1973), నిప్పులాంటి మనిషి (1974- షేర్ ఖాన్ పాత్ర), జీవన జ్యోతి (1975), సిరిసిరిమువ్వ (1976), సెక్రటరీ (1976), చక్రధారి (1977), దాన వీర శూర కర్ణ (1977- భీముడు), యమగోల (1977-యముడు), శుభలేఖ (1982- అంకెల ఆదిశేషయ్య), శ్రుతిలయలు (1987- వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు), రుద్రవీణ (1988), నారీ నారీ నడుమ మురారి (1990- జానకిరామయ్య), సూత్రధారులు (1990- నీలకంఠయ్య), గ్యాంగ్ లీడర్ (1991- జైలర్), భైరవ ద్వీపం (1994), ముద్దుల ప్రియుడు (1994), యమలీల (1994- యముడు), ఘటోత్కచుడు (1995-ఘటోత్కచుడు), సాహసవీరుడు - సాగర కన్య (1996), సూర్యవంశం (1998), శుభాకాంక్షలు (1998- సీతారామయ్య), సమరసింహారెడ్డి (1999), మురారి (2001), అరుంధతి (2009), నరసింహుడు (2005), దీర ఆయుష్మాన్ భవ (2025- చివరి సినిమా) ఇత్యాది చిత్రాలలో నటించారు. తాయారమ్మ-బంగారయ్య వంటి కొన్ని చిత్రాలలో వెరైటీ పాత్రలు ధరించారు.



**నిర్మాతగా...**

నిర్మాతగా సత్యనారాయణ రమా ఫిల్మ్ ప్రొడక్షన్ అనే బ్యానర్‌పై అనేక చిత్రాలు నిర్మించారు. ఇద్దరు దొంగలు, కొదమ సింహం, బంగారు కుటుంబం, ముద్దుల మొగుడు ఇత్యాది చిత్రాలను ఆయన నిర్మించారు.

కైకాల సత్యనారాయణ తెలుగు సినీ పరిశ్రమకు చిరస్థాయిగా గుర్తుండిపోయే నటుడు. ఆయన పాత్రల వైవిధ్యం, సహజ నటన, గంభీర స్వరం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి. కైకాల సత్యనారాయణ మొదటగా ఎక్కువగా గుర్తింపు పొందింది విలన్ పాత్రల ద్వారానే. పేక్షకుల్లో భయాన్నీ, అసహ్యాన్నీ కలిగించేలా నటించగలగడం ఆయన ప్రత్యేకత. అధికారం, అహంకారం, కఠినత్వం ఉన్న పాత్రలు అద్భుతంగా పోషించారు. కిరాతక జమీందారు, నియంతలా ప్రవర్తించే రాజు, కుట్రలుచేసే మంత్రివర్గ నాయకుడు, తర్వాత కాలంలో ఆయన తండ్రి పాత్రలకు ప్రతీకగా మారారు. కఠిన తండ్రి, ప్రేమను బయటపెట్టలేని తండ్రి, విలువలకు నిలబడ్డ సంప్రదాయవాది తండ్రి ఇత్యాది పాత్రల్లో భావోద్వేగాల లోతు స్పష్టంగా కనిపిస్తుంది. విలన్‌గా పేరు వచ్చినా, హాస్యంలో కూడా ఆయన అసాధారణ ప్రతిభ చూపారు. తెలివైన వ్యంగ్యం, సహజ సంభాషణ శైలి, ముకాభినయంతో నవ్వు పుట్టించడం, హాస్యం కూడా గంభీరంగా చెప్పగలగడం ఆయనకే సాధ్యం. గ్రామీణ నేపథ్యంలో పాత్రలు ఆయనకు బాగా సరిపోయేవి. గ్రామ పెద్ద, రైతు, సంప్రదాయానికి ప్రతినిధి తెలుగు నేల వాసన ఉన్న పాత్రలకు ప్రాణం పోశారు. అతి నటనకు దూరంగా, సహజంగా మాట్లాడటం, నడవటం, పాత్రలో పూర్తిగా లీనమయ్యే శైలి, గంభీరమైన శైలి, స్వర మాధుర్యం, సంభాషణలకు బరువు తెచ్చే గొంతు ఇత్యాదివి ఆయన దాదాపు ఆరు దశాబ్దాల నటనా జీవితానికి ప్రతీకగా నిలుస్తాయి.

యముడి పాత్రలో ప్రజల మనస్సుల్లో చెరగని ముద్రవేసిన ఆ మహానటుడు తన 87 సంవత్సరాల వయస్సులో 2022 డిసెంబర్ 23 శుక్రవారం తెల్లవారుఝామున 4 గంటలకు హైదరాబాద్ ఫిలింనగర్‌లోని తన స్వగృహంలో అనారోగ్యంతో కన్ను మూశారు. కైకాల సత్యనారాయణ నవరస నటనా సార్వభౌమ, కళాప్రపూర్ణ బిరుదులు అందుకున్నారు. ఆయన తన ఆరు దశాబ్దాలకు పైబడిన సినీ జీవితంలో 28 పౌరాణిక, 51 జానపద, 9 చారిత్రక చిత్రాలతో కలుపుకుని మొత్తం 770కు పైగా చిత్రాల్లో నటించారు. కైకాల తన సినీ కెరీర్‌లో మొత్తం 200 మందికి పైగా దర్శకులతో పని చేశారు. కైకాల నటించిన చిత్రాల్లో 223 పైచిలుకు చిత్రాలు ఏకంగా 100 రోజులుకు పైగా ఆడాయి. 59 సినిమాలు అర్ధ శతదినోత్సవాలు జరుపుకున్నాయి. పది చిత్రాలు శతదినోత్సవం జరుపుకోగా మరో 10 సినిమాలైతే ఏకంగా ఏడాది పాటు నడిచాయి. ఎన్టీఆర్‌తో కలిసి దాదాపు 101 చిత్రాలలో నటించారు. 1994లో బంగారు కుటుంబం సినిమాలో నటనకుగాను ఆయన నంది అవార్డు గెలుచుకున్నారు. అలానే 2011లో రఘుపతి వెంకయ్య పురస్కారం అందుకున్నారు. 2017లో ఫిల్మ్ ఫెయిర్ జీవితకాల సాఫల్య పురస్కారం, ఎన్టీఆర్ విజ్ఞాన ట్రస్ట్ పురస్కారం, ఒక ప్రభుత్వేతర సంస్థ ఇచ్చిన నటశేఖర పురస్కారం, కావలి సాంస్కృతిక సంఘంవారు ఇచ్చిన కళా ప్రపూర్ణ, మరో సాంస్కృతిక సంఘం అనేకమంది పెద్దమనుషులు, పురజనుల మధ్య ఇచ్చిన నవరసనటనా సార్వభౌమ, 2015లో అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థ ప్రదానం చేసిన సినీరత్న పురస్కారం అందుకున్నారు. ఇంత మహానటుడికి పద్మశ్రీ పురస్కారం లభించకపోవడం కొంతలోటు అనే చెప్పాలి. ఈ విషయమై చాలా మంది మీడియా పరంగా తమ ఆవేదనను వ్యక్తం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఏది ఏమైనా మరణానంతరమైనా కైకాల సత్యనారాయణకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటిస్తే బాగుంటుందని చాలామంది అభిమానుల కోరిక.

**షేక్ అబ్దుల్ హకీం జాని,తెనాలి.**

సెల్ : **9949429827**

hakeemjani786@gmail.com

సూర్య చిత్ర
www.suryaa.com
నేటి దినపత్రిక
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం డిసెంబర్ 26 2025






**క్రిస్మస్ సందర్భంగా ఒకే రోజు 5 మూవీస్ ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. సూపర్ నేచరల్ థ్రిల్లర్స్ నుంచి హిస్టారికల్, స్పోర్ట్స్ డ్రామా వరకూ సందడి చేయనున్నాయి. ఇయర్ ఎండింగ్‌లో మూవీ లవర్స్‌కు ఫుల్ థ్రిల్ పంచేందుకు మూవీస్ రెడీ అయ్యాయి. హారర్, సూపర్ నేచరల్ థ్రిల్లర్స్ నుంచి స్పోర్ట్స్, హిస్టారికల్ డ్రామా వరకూ మూవీస్ థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఒకే రోజు 5 సినిమాల వరకూ క్రిస్మస్ సందర్భంగా రానున్నాయి. అటు ఓటీటీల్లోనూ మూవీస్, వెబ్ సిరీస్‌లు అందుబాటులోకి రాబోతున్నాయి. మరి ఆ లిస్ట్ ఓసారి చూస్తే...**

ఆది నేచరల్ థ్రిల్లర్ 'శంబాల'

చాలా రోజుల తర్వాత టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ డిఫరెంట్ కాన్సెప్ట్ నేచరల్ థ్రిల్లర్ 'శంబాల'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సైన్స్‌కు శాస్త్రానికి మధ్య జరిగే సంఘర్షణే ఈ మూవీ. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్స్, టీజర్ భారీ హైప్ క్రియేట్ చేశాయి. యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తుండగా... ఆది సరసన అర్చన అయ్యర్ హీరోయిన్‌గా నటించారు. స్వాసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 25న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.





రోషన్ 'ఛాంపియన్'

యంగ్ హీరో రోషన్, అనస్వర రాజన్ జంటగా నటించిన లేటెస్ట్ స్పోర్ట్ డ్రామా 'ఛాంపియన్'. చాలా గ్యాప్ తర్వాత స్వాతంత్ర్యం నాటి బ్యాక్ డ్రాప్ స్టోరీతో రోషన్ ఎంటర్టైన్ చేయబోతున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించగా... ఒకప్పటి స్టార్ హీరో నందమూరి కల్యాణ్ చక్రవర్తి కీలక పాత్ర పోషించారు. ఈ నెల 25న మూవీ రిలీజ్ కానుంది.

హారర్ థ్రిల్లర్ 'ఈషా'

హెబ్బా పటేల్, త్రిగుణ్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ హారర్ థ్రిల్లర్ 'ఈషా'. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్, టీజర్, వార్నింగ్ వీడియో భయపెడుతున్నాయి. ఆడియన్స్‌కు ఫుల్ హారర్ థ్రిల్లింగ్ పంచేందుకు ఈ నెల 25న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీనివాస్ మన్నే దర్శకత్వం వహించగా... హెబ్బా పటేల్, త్రిగుణ్‌లతో పాటు అఖిల్ రాజ్, సిరి, పృథ్వీరాజ్ తదితరులు కీలక పాత్రలో పోషించారు. బన్నీ వాస్, వంశీ నందిపాటి మూవీని రిలీజ్ చేయనున్నారు.

సోషల్ డ్రామా 'దండోరా'

సమాజంలో అసమానతలు ప్రధానాంశంగా సెన్సిటివ్ కాన్సెప్ట్‌తో రాబోతోన్న సోషల్ డ్రామా 'దండోరా'. మురళీ కాంత్ దర్శకత్వం వహించిన మూవీలో శివాజీ, బిందు మాధవి, నవదీప్, మౌనికా రెడ్డి, రవికృష్ణ, అనూష, రాధ్యా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 25న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

హిస్టారికల్ డ్రామా 'వృషభ'

మలయాళ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ హిస్టారికల్ డ్రామా 'వృషభ'. తండ్రీ కొడుకుల ఎమోషన్, సెంటిమెంట్ బ్యాక్ డ్రాప్‌గా నందకిశోర్ దర్శకత్వం వహించారు. సామ్రాజిత్ లంకేష్, బాలీవుడ్ నటుడు సంజయ్ కపూర్ కుమార్తె షానయ కపూర్, రోషన్ మేక కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 25న మలయాళంతో పాటు తెలుగులోనూ మూవీ రిలీజ్ కానుంది.

యూత్ ఫుల్ 'బ్యాడ్ గాళ్స్'

యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'బ్యాడ్ గాళ్స్' 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్ లైన్ ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీకి '30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' ఫేం డైరెక్టర్ ఫణి ప్రదీప్ ధూళిపూడి దర్శకత్వం వహించారు. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. రేణు దేశాయ్ కీ రోల్ ప్లే చేశారు.

'పతంగ్' మూవీ

ప్రీతి పగడాల, వంశీ పూజిత్, ప్రణవ్ కౌశిక్ ప్రధాన పాత్రదారులుగా నటించిన లేటెస్ట్ యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'పతంగ్'. ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకత్వం వహించిన ఈ మూవీలో గౌతమ్ మేనన్, ఎస్పీ చరణ్ కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 25న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

కిచ్చా సుదీప్ 'మార్క్'

కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ ప్రధాన పాత్రలో నటించిన క్రైమ్ డ్రామా 'మార్క్'. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా సుదీప్ కనిపించనుండగా... నవీన్ చంద్ర, యోగిబాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 25న కన్నడతో పాటు తెలుగులోనూ మూవీ రిలీజ్ కానుంది.

ఓటీటీ మూవీస్ / వెబ్ సిరీస్‌లు

**నెట్ ఫ్లిక్స్ – పోస్ట్ హౌస్ (డిసెంబర్ 22), ప్యారడైజ్ (డిసెంబర్ 24), గుడ్ బై జాన్ (డిసెంబర్ 24), ఆంధ్ర కింగ్ తాలూకా (డిసెంబర్ 25), రివాల్వర్ రీటా (డిసెంబర్ 26)**

**జీ5 – ఏక్ దివానే కీ దివానియత్ (డిసెంబర్ 26)**

**అమెజాన్ ప్రైమ్ – సూపర్ నేచరల్ (వెబ్ సిరీస్ – డిసెంబర్ 22)**

ప్రస్తుత కాలంలో ఓటీటీ హవా ఎంతగా నడుస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. థియేటర్లలో విడుదలైన సినిమా 15 నుంచి 20 రోజుల్లోనే ఓటీటీకి వచ్చేస్తుండటంతో, ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లడం కంటే ఇంట్లోనే సినిమా చూడటానికి ఎక్కువగా ఇష్టపడుతున్నారు. తక్కువ ఖర్చుతో కుటుంబమంతా కలిసి సినిమా చూసే అవకాశం ఉండటంతో, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి ప్రతి వారం కొత్త కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లను స్ట్రీమింగ్ చేస్తున్నాయి.



అయితే సినీ ప్రియులకు ఈ వారం డబుల్ ధమాకా ఖాయంగా కనిపిస్తోంది. పలు సూపర్ హిట్ సినిమాలతో పాటు క్రేజీ వెబ్ సిరీస్‌లు ఈ వీకెండ్ స్ట్రీమింగ్‌కు రాబోతున్నాయి. ముఖ్యంగా రామ్ పోతినేని, కీర్తి సురేశ్ చిత్రాలతో పాటు హాలీవుడ్ వెబ్ సిరీస్ 'స్ట్రేంజర్ థింగ్స్' కూడా సిద్ధంగా ఉన్నాయి. ఏ ప్లాట్ ఫామ్ లో ఏ ఏ సినిమాలు, వెబ్ సిరీస్ లు రాబోతున్నాయో మీకోసం ప్రత్యేకంగా.. అన్నీ ప్లాపులే.." నెట్‌ఫ్లిక్స్ : ఆంధ్ర కింగ్ తాలుకా : రామ్ పోతినేని నటించిన ఈ సినిమా డిసెంబరు 25న క్రిస్మస్ కానుకగా రానుంది. ఇది ఒక అభిమాని తన స్టార్ హీరో కోసం చేసే ప్రయాణంగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచించి రివాల్వర్ రీటా కీర్తి సురేశ్ నటించిన ఈ క్రైమ్ కామెడీ డిసెంబరు 26న స్ట్రీమింగ్ కానుంది. డార్క్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా అనుకున్నంత విజయాన్ని నమోదు చేయలేకపోయింది. "రామ్ చరణ్ 'పెద్ది' మాస్ సీన్ లీక్.. ఫోటోలు వైరల్.." స్ట్రేంజర్ థింగ్స్ సీజన్ 5 : ప్రపంచవ్యాప్తంగా క్రేజ్ ఉన్న ఈ సిరీస్ చివరి సీజన్‌లోని కీలక ఎపిసోడ్లు తెలుగు డబ్బింగ్‌తో సహా డిసెంబరు 26న విడుదల కానున్నాయి. డిస్నీ హాట్‌స్టార్: నోబడీ 2 : హాలీవుడ్ యాక్షన్ మూవీ డిసెంబరు 22 నుండే అందుబాటులోకి వచ్చింది. "తెలుగు సినీ పరిశ్రమలోని రాజకీయాలతో పోలిస్తే ఏపీ, తెలంగాణ రాజకీయాలు 'వేస్ట్'" ద బ్యాడ్ బాయ్ అండ్ మీ: తెలుగు డబ్బింగ్ మూవీ డిసెంబరు 22న స్ట్రీమ్ అవుతుంది. జీ5

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర


మత్తెక్కించే అందాలతో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది హాట్ భామ సిమ్రాన్ కౌర్. హద్దులు లేకుండా అందాలన్నీ పంచేస్తూ రెచ్చిపోతుంది. తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియా రాకతో ఎంతో మంది ఇన్ఫ్లూయెన్సర్లుగా మారి దేశవ్యాప్తంగా క్రేజ్‌ను దక్కించుకుంటు న్నారు. ప్రతిభ ఉండి దానిని ఎలా బయటపెట్టాలో తెలియక సతమతం అవుతున్న వారికి సామాజిక మాధ్యమాలు ఓ ఫ్లాట్‌ఫాంలా మారాయి. తమ దగ్గర ప్రతిభను యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ నేమ్ అండ్ ఫేమ్‌తో పాటు రెండు చేతుల సంపాదిస్తున్నారు కొందరు ఇన్ఫ్లూయెన్సర్లు. ఇది కాక సినిమాలు, సీరియల్స్, షార్ట్ ఫిలిమ్స్‌లో అవకాశాలు దక్కించుకుని నటులుగానూ స్థిరపడుతున్నారు. గతంలో సినిమాలు తీయాలంటే ఆడిషన్స్ చేసి తమకు నచ్చినవాళ్లని ఎంపిక చేసేవాళ్లు దర్శక నిర్మాతలు. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో రాకతో రెడీ మేడ్‌గా నటీనటులు దొరికేస్తున్నారు. ముద్దుగుమ్మలు కూడా తమ అంద చందాలతో హాట్ హాట్ ఫోటో షూట్‌లు చేస్తూ హీరోయిన్లు, ఇతర కీలకపాత్రలలో అవకాశాలు దక్కించుకుంటున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ టూ బాలీవుడ్ ఎంతో మంది ముద్దుగుమ్మలు ఇలా అవకాశాలు అందుకున్నవారే. ఇలా సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు పంజాబీ ముద్దుగుమ్మ సిమ్రాన్ కౌర్. ఓటీటీలలో వరుస అవకాశాలు అందుకోవడంతో పాటు మ్యూజిక్ వీడియోలలోనూ ఆమె నటిస్తూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు. కవితా సేఠ్ - డానిష్ సబ్రీలు రూపొందించిన మన్ బావ్రా అనే మ్యూజిక్ వీడియోలో సిమ్రాన్‌కు మంచి పేరొచ్చింది. అమిత్ పాండే దర్శకత్వంలో తెరకెక్కిన పర్సోనాలో సిమ్రాన్ కౌర్ అద్భుతంగా నటించారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఈ వెబ్ సిరీస్ మెజారిటీ పార్ట్ షూట్ చేశారు. ప్రస్తుతానికి తన ఫోకస్ వెబ్ సిరీస్‌లు, మ్యూజిక్ వీడియోలపైనే ఉందని టీవీ షోలలో తర్వాత బిజీ అవుతానని సిమ్రాన్ కౌర్ తెలిపారు. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లకు మంచి అవకాశాలు దక్కుతున్నాయని.. అక్కడ కూడా వారు బాగానే డబ్బు సంపాదిస్తున్నారని ఆమె తేల్చిచెప్పారు. తనకు పలు మార్గాలు ఉన్నందున హడావుడిగా ఏ ప్రాజెక్ట్‌ను చేపట్టాల్సిన అవసరం లేదని సిమ్రాన్ కౌర్ స్పష్టం చేశారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం డిసెంబర్ 26 2025




ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే క్లిక్ అయిన హీరోయిన్ నభా నటేష్. 2018లో సుధీర్ బాబు నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమైంది అందాల భామ నభా నటేష్.ఈ బ్యూటీ అందానికి కుర్రాళ్ళు ఫిదాఅవుతున్నారు. అంతకు ముందు కొన్ని కన్నడ సినిమాల్లో మెరిసిందీ అందాల తార ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే క్లిక్ అయిన హీరోయిన్ నభా నటేష్. 2018లో సుధీర్ బాబు నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమైంది అందాల భామ నభా నటేష్.ఈ బ్యూటీ అందానికి కుర్రాళ్ళు ఫిదాఅవుతున్నారు. అంతకు ముందు కొన్ని కన్నడ సినిమాల్లో మెరిసిందీ అందాల తార. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైందీ అందాల తార. ఇస్మార్ట్ శంకర్ తన అందం నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన అందంతోనూ మెప్పించింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. డిస్కో రాజా, అదుగో, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో తదితర సినిమాల్లో నటా నటేష్ అభినయానికి మంచి మార్కులు పద్దాయి. కానీ ఆ సినిమాలేమీ హిట్ కాలేదు. చేసిన సినిమాలన్నీ వరుసగా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి.

సోషల్ మీడియా రాకతో చాలా మంది బ్యూటీలు యువతలో క్రేజ్ దక్కించుకున్నారు. తమ టాలెంట్‌ను ఎలా బయట పెట్టాలో తెలియక కుమిలిపోయిన వారికి సోషల్ మీడియా ఓ ఫ్లాట్‌ఫాంలా నిలిచింది. ఈ దెబ్బకి రాత్రికి రాత్రి స్టార్స్‌గా మారినవారు ఎందరో. ఇలాంటి వారిలో బాలీవుడ్ ముద్దుగుమ్మ సాక్షి మాలిక్ కూడా ఒకరు. అరేబియన్ గుర్రంలా ఉండే సాక్షి మాలిక్ తన అందాలతో కుర్రకారు నిద్రలేకుండా చేస్తోంది. 21 జనవరి 1997న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జన్మించారు సాక్షి మాలిక్. నోయిడాలోని జైపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ పూర్తి చేసిన ఈ ముద్దుగుమ్మ చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేవారు. పలు మోడలింగ్, ఫ్యాషన్ షోలలో పాల్గొని మంచి గుర్తింపు దక్కించుకుంది సాక్షి మాలిక్. చదువు పూర్తి చేసిన తర్వాత తన మకాంను ముంబైకి మార్చింది ఈ బ్యూటీ. మోడలింగ్‌లో ఉన్న కొద్దిపాటి అనుభవంతో అవకాశాల కోసం ప్రయత్నించింది. ఈ క్రమంలో టీవీ యాడ్స్‌లో నటించింది. నైకా, పీసీ జ్యువెలరీ వంటి బ్రాండ్స్‌కు సంబంధించిన వాణిజ్య ప్రకటనల్లో నటించింది. తన అందచందాలతో బాలీవుడ్ దర్శక నిర్మాతల కళ్లలో పడిన ఈ ముద్దుగుమ్మకు హిందీ సినిమాలలో అవకాశాలు వచ్చాయి. 2018లో సోను కే టిటుకి స్వీటీ సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. ఇందులోని బాం డిగ్గి డిగ్గి అనే పాట మాస్‌ను ఊపేయడంతో పాటు సాక్షికి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇదే సమయంలో అర్మాన్ మాలిక్ రూపొందించిన వెహం అనే మ్యూజిక్ వీడియోలోనూ నటించి ఇంటర్నెట్‌ను షేక్ చేసింది. అయితే నేచురల్ స్టార్ నాని హీరోగా ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన వీ సినిమాలో తన అనుమతి లేకుండా తన ఫోటోను ఉపయోగించినందుకు గాను బాంబే హైకోర్టులో పరువు నష్టం దావా వేయడం కలకలం రేపింది. ఇందులో ఓ ఫోన్‌లో కమర్షియల్ సెక్స్ వర్కర్ ఫోటోను మరో వ్యక్తికి చూపించే ఓ సీన్ ఉంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర


బుట్టబొమ్మ పూజా హెగ్డేకి టాలీవుడ్‌లో ఈ మధ్య టైమ్ అస్సలు కలిసి రావట్లేదు. మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా నుంచి బయటకు వచ్చిన తర్వాత తెలుగులో ఆఫర్లు తగ్గాయి. స్టార్ హీరోలే కాదు, మీడియం రేంజ్ హీరోలు కూడా పూజాని పెద్దగా పట్టించుకోలేదు. అయితే, టాలీవుడ్‌లో గ్యాప్ వచ్చినా పూజా మాత్రం అస్సలు తగ్గట్లేదు. తమిళ, హిందీ పరిశ్రమలు ఈమెకు అండగా నిలిచాయి. ప్రస్తుతం ఆమె చేతిలో నాలుగు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. తమిళంలో దళపతి విజయ్ సరసన 'జన నాయగన్', రాఘవ లారెన్స్‌తో 'కాంచన 4' చేస్తూ బిజీగా ఉంది. అటు బాలీవుడ్‌లో వరుణ్ ధావన్‌తో కలిసి 'హై జవాని తో ఇష్క్ హోనా హై' సినిమాలో నటిస్తూ తన స్టార్ ఇమేజ్ కోసం గట్టిగానే ట్రై చేస్తుంది.ఇక తెలుగు ప్రేక్షకులకు అదిరిపోయే న్యూస్ ఏంటంటే.. చాలా కాలం తర్వాత పూజా హెగ్డే మళ్ళీ టాలీవుడ్‌లోకి రీ-ఎంట్రీ ఇస్తోంది. మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నెలకుడితి దర్శకత్వంలో వస్తున్న సినిమాలో పూజా హీరోయిన్‌గా ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం ఈమె తన గ్లామర్‌ని, యాక్టింగ్‌ని నమ్ముకుని ఈ సినిమాలపైనే పూర్తి ఫోకస్ పెట్టింది. ఒకప్పుడు సౌత్ ఇండియాను ఊపేసిన ఈ బుట్టబొమ్మ, ఇప్పుడున్న ఈ నాలుగు సినిమాల్లో ఒక్కటి హిట్టయినా మళ్ళీ స్టార్ స్టేటస్ అందుకోవడం పక్కా. తన కాన్ఫిడెన్స్ ఏమాత్రం కోల్పోకుండా, అవసరమైతే టైర్-2 హీరోలతో కూడా నటించేందుకు రెడీ అంటోంది.



సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం డిసెంబర్ 26 2025


సంయుక్త మీనన్ పాప్‌కార్న్’ అనే మలయాళ సినిమాతో హీరోయిన్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. తమిళ, మలయాళ, తెలుగు ఇండస్ట్రీల్లో హీరోయిన్‌గా నిలదొక్కుకోవడానికి ప్రయత్నిస్తోంది. భీమ్లా నాయక్‌తో తెలుగులో అడుగుపెట్టనుంది.

తన కెరీర్‌లో తొలిసారి ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో నటిస్తోంది. దీపావళి సందర్భంగా ‘ది బ్లాక్ గోల్డ్’ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. హస్య మూవీస్ బ్యానర్‌లో రాజేశ్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సింధు మాగంటి సహ నిర్మాత. ఈ పోస్టర్లో సంయుక్త చాలా వైలెంట్‌గా కనిపిస్తోంది. యోగేశ్ కేఎంసీ దర్శకత్వం, సమర్పకురాలు సంయుక్త, సంగీతం %ూఖఎ జూ%, సినిమాటోగ్రఫీ ఏ. వసంత్, ఎడిటింగ్ చోటా కె. ప్రసాద్. పోస్టర్‌లో రైల్వేస్టేషన్‌లో తుపాకీ, చుట్టూ శవాలు, రక్తం ఈ యాక్షన్ థీమ్ హైలైట్‌గా నిలుస్తుంది.భీమ్లా నాయక్, బింబిసార, విరూపాక్ష వంటి హిట్ చిత్రాలతో టాలీవుడ్ స్టార్‌డమ్ తెచ్చుకున్న సంయుక్త మీనన్ తన కెరీర్‌లో మరో మైలురాయికి చేరబోతోంది. ఇన్నాళ్లూ గ్లామర్ రోల్స్ మాత్రమే చేసిన సంయుక్త తొలిసారి ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో నటిస్తోంది. వెంకటేష్‌తో ‘చింతకాయల రవి’ వంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అందించిన యోగేష్ కేఎంసీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి ‘ ది బ్లాక్ గోల్డ్ ’ అనే టైటిల్ ఫిక్స్ చేశారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర







ఆకాంక్ష పూరి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 26 2025




ఇటీవల హీరోయిన్ నిధి అగర్వాల్ జనంలో చిక్కుకుపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రభాస్ ది రాజా సాబ& సినిమాలో రెండో సాంగ్ లాంచ్‌కు వెళ్ళి వస్తున్న తరుణంలో జనాలు చుట్టుముట్టి ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు  కూడా అటువంటి పరిస్థితి ఎదుర్కొంది. హైదరాబాద్ సిటీలోని ఒక శారీ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరు అయ్యారు. అక్కడి నుండి తిరిగి వస్తున్నప్పుడు సమంతను జనాలు చుట్టుముట్టారు. దాంతో ఆమె చాలా కష్టపడి తన కారు వద్దకు చేరుకున్నారు. హైదరాబాద్‌లోని ఒక శారీ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సమంత రూత్ ప్రభు హాజరయ్యారు. పెళ్లి తర్వాత తెలంగాణలో ఆమె అటెంట్ అయిన మొదటి ప్రోగ్రామ్ ఇదేనని చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఆమె సిల్క్ చీరలో కనిపించారు. ఈ కార్యక్రమం నుండి సామ్ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటిలో ఒక వీడియోలో సమంత ప్రభును చుట్టూ జనసమూహం చుట్టుముట్ట్లు చూడవచ్చు. షోరూమ్ ఓపెనింగ్ నుండి బయటకు వచ్చి తన కారులో కూర్చోవడానికి ప్రయత్నించినప్పుడు... జనాలు అదుపు తప్పిపోయి ఆమెపై పడ్డారు.



మలైకా అరోరా.. 50 ఏళ్ల వయస్సు దాటిన ఈ అమ్మడు కొత్త నిర్వచనం ఇస్తోంది. నటి, మోడల్, డాన్సర్, టీవీ హోస్ట్‌గా బహుముఖ ప్రతిభ చూపుతూ, సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ట్రెండ్ సెట్ చేస్తోంది. తాజా ఫోటోషూట్‌తో మరోసారి నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. ఐటెం సాంగ్స్‌తో కెరీర్‌కు బలమైన గుర్తెచ్చుకున్న మలైకా, సినిమాలకన్నటై-ఫిట్‌నె-లైఫ్‌స్టైల్‌తో ఎక్కువగా పాపులర్ అయింది. క్రమశిక్షణ, కంటెంట్ సెలక్షన్ ఆమెను ఎప్పుడూ వార్తల్లో ఉంచుతున్నాయి. ఈ లేటెస్ట్ పిక్స్‌లో నూ౦ట్రల్ టోన్స్ థీమ్ ప్రధాన ఆకర్షణ. లేత గోధుమ రంగు స్ట్రాపీ బాడీకాన్ డ్రెస్, మ్యాచింగ్  బాస్ లేడీ వైబ్స్ క్రియేట్ చేస్తున్నట్టుగా కనిపించింది. మినిమల్ మేకప్, లూజ్ హెయిర్ లుక్‌కు క్లాస్ జోడించాయి. న్యూట్రల్ టోన్స్, స్ట్రాంగ్ ఎనర్జీ అంటూ  క్యాప్షన్ ఆమె ఆటిట్యూడ్‌ను స్పష్టంగా చూపిస్తుంది. సింప్లిసిటీతోనే పవర్‌ఫుల్ ఇంపాక్ట్ ఇవ్వడం మలైకా స్టైల్. పెద్ద ఎమరాల్డ్ గ్రీన్ రింగ్, టాటూ లుక్‌కు టచ్ ఇచ్చాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 26 2025 14

కుర్రకారు గుండెల్లో సెగలు రేపుతుంది అనైనా గుప్తా. అందాల వడ్డులో ఈ బ్యూటీ చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. ఫొటో షూట్‌లో వయ్యారాలన్నీ ఒలకబోస్తూ రచ్చచేస్తుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫిక్స్ వైరల్ అవుతున్నాయి. అనారా గుప్తా, భోజ్‌పురి చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన నటి. తన అందం, అభినయంతో లక్షలాది మంది అభిమానులను సంపాదించుకుంది. ముఖ్యంగా భోజ్‌పురి సినిమాల్లో తన గ్లామరస్ పాత్రలకు పేరుగాంచిన అనారా, అనేక విజయవంతమైన చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. మోడలింగ్ రంగం ద్వారా తన కెరీర్‌ను ప్రారంభించిన అనారా, 2003లో ‘మిస్ జమ్మూ’ అందాల పోటీలో విజేతగా నిలిచింది. ఈ అందాల పోటీలో గెలవడం ఆమె సినీ పరిశ్రమకు మార్గం సుగమం చేసింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 26 2025




'మన శంకర వర ప్రసాద్ గారు' శరవేగంగా జరుగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ మెగాస్టార్ చిరంజీవి మాస్–అండ్–ఫ్యామిలీ ఎంటర్‌టై నర్ 'మన శంకర వర ప్రసాద్‌గారు'. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంఅద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో  సంచలనం సృష్టిస్తోంది. విక్టరీ వెంకటేష్ కీలకమైన ప్రత్యేక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌లపై నిర్మాతలు సాహు గారపాటి,  సుస్మిత కొణిదెల నిర్మిస్తుండగా, శ్రీమతి అర్చన సమర్పిస్తు న్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్–ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా మేకర్స్ సినిమా నుంచి రిలీజ్ చేసిన మెగాస్టార్ చిరంజీవి కొత్త స్టిల్ అదిరిపోయింది. బ్లాక్ సూట్, వైట్ షర్ట్, కళ్లకు డార్క్ గ్లాసెస్‌తో  ఒక చేతిలో గన్ పట్టు కుని స్టైలిష్‌గా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న మెగాస్టార్ స్టిల్ సోషల్ మీడి యాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే మీసాల పిల్ల, శశిరేఖ పాటలు చార్ట్‌బస్టర్ హిట్స్‌గా సంచలనం సృష్టించాయి. అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్న చిరంజీవి, వెంకటేష్ పై చిత్రీకరించిన పాటని రిలీజ్ చేయబోతున్నారు. దీనికి సంబంధించిన అనౌన్స్ మెంట్ త్వరలోనే రాబోతోంది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీ తం అంది స్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని, తమ్మిరాజు ఎడిటిం గ్ను, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. కథను ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సంయుక్తంగా రాశారు.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం డిసెంబర్ 26 2025


ఇటీవల యానిమేషన్ ఫిలింగా రూపొంది భారతదేశంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో విశేష ఆదరణ పొందిన నరసింహా అవతార్ సినిమా గురించి అందరికి తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరో యానిమేషన్ ఫీచర్ ఫిలిం రిలీజ్ కాబోతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందిన ఈ భారీ యానిమేటెడ్ ఫిలిం 'మిషన్ సాంటా'. ఈ అత్యుత్తమ యానిమేషన్ ఫీచర్ ఫిలిం ఈ నెల 25న క్రిస్మస్ కానుకగా భారత్‌తో పాటు ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాల్లో ఒకేసారి ఈ చిత్రం థియేటర్‌లో సందడి చేయబోతుంది. ఇందులో భాగంగా ఈనెల 25న అంటే అదే రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రధాన నగరాల్లోని పలు థియేటర్‌లో 'మిషన్ సాంటా' రిలీజ్ కాబోతుంది. కుటుంబ సమేతంగా చూడదగ్గ కథతో రూపొందిన హై ఎనర్జీ యానిమేటెడ్ అడ్వెంచర్ చిత్రం ఇది. యానిమేషన్ క్వాలిటీ, సినిమాలో ఉండే ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, అడ్వెంచరస్ అన్ని మీకు ఓ అద్భుతమైన సినిమాను చూసిన ఫీలింగ్‌ను, ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా ఇవ్వబోతుంది. అన్ని తరగతుల ప్రేక్షకులు ఈ సినిమాను ఎంజాయ్‌చేస్తారు. ముఖ్యంగా చిన్నారులు, తల్లిదండ్రులు, తాత ముత్తాలు అందరూ కలిసి వెండితెరపై చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. అద్భుతమైన సినిమా టిక్ విజువల్స్, స్పీడ్‌గా ఉండే కథ, కథనాలు, అన్ని వర్గాల వారి మనసులను తాకే ఎమోషన్స్, థ్రిల్లింగ్‌గా ఫీలయ్యే సాహసాలు, ధైర్యంతో కూడిన పాత్రలు ఈ సినిమాలో ఉండే ప్రధాన హైలైట్స్. భారతీయ యానిమేషన్ రంగానికి ఈ సినిమా ఓ కీలక మైలురాయిగా నిలువనుంది. ఈ చిత్రానికి సంబంధించిన కథ, స్క్రిప్ట్ మరియు పాత్రల డిజైన్ లాస్ ఏంజిల్స్‌లో డెవలప్ చేశారు. పూర్తి యానిమేషన్ ప్రొడక్షన్ భారత్‌లో భారతీయ సీనియర్ యానిమేషన్ నిపుణుల పర్యవేక్షణలో జరిగింది. సుమారు 20 నెలల పాటు 150కి పైగా భారతీయ యానిమేషన్ నిపుణులు ఈ చిత్ర నిర్మాణంలో పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని నిర్మించిన బ్రాడ్‌విజన్ ఇండియా మరియు స్టూడియో56, భారతీయ యానిమేషన్‌ను కేవలం సేవల స్థాయి నుంచి క్రియేటివ్‌గా, వాణిజ్యపరంగా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించాయి. ఇంగ్లీష్ భాషలో విడుదలవుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ ప్రీమియం యానిమేటెడ్ థియేట్రికల్ అనుభవాన్ని అందించనుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం డిసెంబర్ 26 2025




సుడిగాలి సుధీర్ గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ ఈ కీలక పాత్రలో కనిపించనున్నారు. అక్షరగౌడకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ వడ్డీ కాంతమ్మగా ఆమె ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వడ్డీ కాంతమ్మ గెటప్ లో అక్షరగౌడ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. యంగ్ అండ్ టాలెంటెడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, చింతా శ్రీనివాస్ రైటర్. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 26 2025





భారతీయులకు క్రికెట్, సినిమానే ఎంటర్‌టైన్‌మెంట్ అనే విషయం అం దరికి తెలిసిందే. ఈజిరెంటికి విడదీయలేని అనుబంధం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని నటునిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వంశీ చాగంటి ఈబిజీ గ్రూప్ ఇర్ఫాన్‌ఖాన్, హరితో కలిసి టాలీవుడ్ ప్రో లీగ్‌ను ఏర్పాటు చేయటం జరగింది. హైదరాబాద్‌లోని నోవాటెల్ హొటల్‌లో ఎంతో ఘనంగా 'టాలీవుడ్ ప్రో లీగ్' ప్రారంభ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెజెండరీ క్రికెటర్స్ కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, సురేశ్ రైనా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా టాలీవుడ్ ప్రో లీగ్ ఫౌండర్స్‌లో ఒకరైన వంశీ చాగంటి మాట్లాడుతూ"స్టార్స్ మాత్రమే క్రికెట్ ఆడటం ఇప్పటివరకు మనందరం చూశాం. సినిమా పరిశ్రమ 24 శాఖల్లోని పనిచేసే ఎవరైనాసరే వారి పోస్ట్‌లను పక్కనపెట్టి అందరూ కలిసి క్రికెట్ ఆడితే ఎలా ఉంటుంది? అనే ఆలోచన నుండి పుట్టిందే మా ఈ టాలీవుడ్ ప్రో లీగ్. ఒకసారి పోలీస్ డిపార్ట్‌మెంట్ వారితో కలిసి క్రికెట్ ఆడుతున్నప్పుడు ఓపెనెర్లుగా పోలీస్ బాస్ సి.వి ఆనంద్‌గారు, కానిస్టేబుల్ లోక్‌న్యాద్ నాయక్‌తో కలిసి బ్యాటింగ్‌కు వచ్చి చక్కటి సమన్వయంతో ఇద్దరు ఎంతో గొప్పగా ఆడారు. ఆరోజు వారి పోస్ట్‌లను పక్కనపెట్టి వారిద్దరు కలిసి ఆడిన క్రికెట్ ఆటే నా మదిలో నిలిచిపోయింది. అప్పుడనిపించింది మన ఇండస్ట్రీలో కూడా అనేక శాఖల్లో పనిచేసే ఎంతోమంది క్రికెట్‌ను బాగా ఆడతారు. వాళ్లందరిని ఒక తాటిపైకి తీసుకువస్తే బావుంటుంది అనే ఐడియాను 'దిల్' రాజుగారికి చెప్పగానే మంచి ఐడియా వంశీ దీన్ని నువ్వు ఎగ్జిక్యూట్ చేయ్ నీ వెనక నేనున్నాను అంటూ అభయమిచ్చారు. రాజు గోహెడ్ అనగానే నేను ఇంకేం ఆలోచించలేదు. వెంటనే ఈ ఐడియాను ఈబిజీ గ్రూప్ యండి ఇర్ఫాన్‌ఖాన్‌కి, హరికి చెప్పాను. వాళ్లు మంచి ప్రోగ్రాం అవుతుంది అంటూ ముందుకు వచ్చి ఇంత గొప్ప ప్రోగ్రాం చేయటానికి ఎంతో సహకరించారు. ఫిబ్రవరి 13,14,15, 21,22 తేదిల్లో ఐదురోజుల పాటు జరిగే ఈ క్రికెట్ సమరం ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. ఈ పోటీల్లో ఆరు టీమ్‌లు పాల్గొంటాయి. ఆరు టీమ్‌లకు టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఓనర్స్‌గా వ్యవహరిస్తాయి.









నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర

